19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 08 డిసెంబర్ 2024 పేజీలు : 8

# అన్యాయాన్ని ధైర్యంగా ప్రశ్నించాలి

**-జగిత్యాల టౌన్ సీఐ వేణుగోపాల్**
**-టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అల్ఫోర్స్ శివవీధి స్కూల్ విద్యార్థులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 7 :** బయట జరిగే ఎటువంటి అన్యాయాన్ని కూడా నేటి యువత ధైర్యంగా ప్రశ్నించాలని, ప్రతి పౌరుడు కూడా యూనిఫామ్ లేని ఒక పోలీసు అధికారి అని జగిత్యాల పట్టణ సీఐ వేణుగోపాల్ అన్నారు. శనివారం ఓపెన్ హౌస్ లో భాగంగా జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ ను అల్ఫోర్స్ శివ వీధి విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లోని అన్ని రికార్డులను చూపించి వాటి గురించి తెలిపారు. రిసెప్షన్, క్రైమ్ ఎంక్వైరీ, చార్జి షీటు, ఎఫ్ఐఆర్, ల్యాండ్ ఆర్డర్ ఏ విధంగా చేయాలి, పోలీస్ డిపార్ట్మెంట్ వారు ప్రజల కోసం ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు, మహిళల యొక్క భద్రత గురించి పోలీస్ డిపార్ట్మెంట్ వారు షి-టీం ను ఏవిధంగా నిర్వహిస్తున్నారో, వైర్లెస్ కమ్యూనికేషన్ ఏ విధంగా నడుస్తుంది, సైబర్ క్రైమ్స్ -2లో







**-అంతిమయాత్రలో పాల్గొన్న పౌర హక్కుల సంఘాలు**
**-మల్లయ్య మృతితో మూగబోయిన రానాపూర్**
**-విప్లవ నినాదాలతో దద్దరిల్లిన రానాపూర్**

# ముగిసిన 'ఏగోలపు' ప్రస్థానం





చురకలు ప్రతినిధి.కమాన్ పూర్ డిసెంబర్ 7. భూమి భూమి బుక్తి కోసం 1995లో నాటి సిపిఐ ఎం ఎల్ పీపుల్స్ వార్ పార్టీలో 1995లో చేరిన ఏ గోలపు మల్లయ్య ఏలియాస్ మధు 46 నేటి సిపిఐ ఎంఎల్ మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కమిటీ కార్యదర్శిగా, ప్లాటు కమాండర్ గా పనిచేయడంతో పాటు పెద్దపల్లి పెద్దపల్లి మహాదేవపూర్ ఏటూరు నాగారం ప్రాంతాల్లో పార్టీ అభివృద్ధి కొరకు ఉద్యమ విస్తరణ కోసం తెలంగాణ ప్రాంతానికి వచ్చి ఈనెల1 ములుగు జిల్లా ఏటూరు నాగారంకు వచ్చి చల్పాక అడవుల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు మల్లయ్య మృతదేహాన్ని శుక్రవారం రాత్రి శుక్రవారం రాత్రి ఇంటికి తీసుకువచ్చి స్వగ్రామం రానాపూర్ కు తీసుకొస్తారు. మృతదేహాన్ని ప్రజాసంఘాల నాయకులు పలు ప్రజాసంఘాల నాయకులు, పౌర హక్కుల సంఘం నాయకులు అమరు వీరుల కమిటీ బంధుమిత్రుల కమిటీ నాయకులు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు, దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. శనివారం జరిగిన మల్లయ్య మల్లయ్య అంతిమయాత్రలో పాల్గొన్న వారు జోహార్ అమరవీరులకు పోరాడుదాం పోరాడుదాం సమా సమాజ సాపన - 2లో



## పేరుకు చిన్న ఊరు ...
# పెద్దన్నల కన్న ఊరు రానాపూరు

**-విప్లవ వీరుల పెంచిన ఊరు మన రానాపూరు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 7.:** నాలుగు దశాబ్దాల క్రితం 'రాడికల్స్' ఆవిర్భావ పోరాటం నుంచి నేటి మావోయిస్టు దండకారణ్య విప్ల ఉద్యమానికి రాణాపురం రణం బిడ్డలు తొలి పోరు అమరుడు బయ్యపు దేవేందర్ రెడ్డి... డిసెంబర్ 1న అమరుడు ఏ గోలపు మల్లయ్య అలియాస్ మధు కమలాకర్... నాటి రాడికల్స్ (పీపుల్స్ వార్) నేటి మావోయిస్టు పార్టీ విప్లవోద్యమానికి నాలుగు దశాబ్దాల పోరు ప్రతిరూపాలుగా చరిత్రలో మిగిలారు. నాడు బయ్యపు దేవేందర్ రెడ్డి.. అదే బూటక ఎన్కౌంటర్ తో పాపిస్ట్ ప్రభుత్వాలు తుపాకులతో కాల్చి చంపిన ఏగోలపు మల్లయ్య అలియాస్ మధు.. ఎంచుకున్న మార్గం దోపిడీ పీడనలేని.. మనిషిని మరో మనిషి దోచుకో వీలు లేని.. సమసమాజం కావాలనే లక్ష్యం.. నీ బాంచన్ కాల్మొక్తా.. దొరతనం బానిస బతుకులు.. వద్దంటూ పిడికిలెత్తి పీడిత ప్రజల పక్షాన పోరు ఎర్రజెండా ఎత్తినందుకే రాజ్య హింస దేవన్న, మల్లన్నలను బలి తీసుకుంది... అయితే ఇప్పటివరకు మావోయిస్టు ఉద్యమంలో తల్లిదండ్రులను కుటుంబాలను రక్త సంబంధాలను - 2లో

# ఏడాదిలో సాధించింది సంతృప్తికరం



**- ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**

రామ కిష్టయ్య సంగన భట్ల...

ప్రజల మనోభావాలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీలను ప్రకటించి, అధికారంలోకి వచ్చిన ఏడాదిలో వాటి అమలు పట్ల సంతృప్తి ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ధర్మపురి క్షేత్రంలో మున్సిపాలిటీ పక్షాన నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 7లక్షల అప్పుతో అధికారం చేపట్టిన తమ ప్రభుత్వం, ఇబ్బందులను అధిగమించి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిన తీరు గురించి వివరించారు. తమ నియోజకవర్గంలో ధర్మపురి -2లో

## పేరుకు చిన్న ఊరు ...

# పెద్దన్నల కన్న ఊరు రానాపూరు

**మొదటి పేజీ తరువాయి...** సుఖ సంతోషాలను వదిలి.. ప్రజల కోసం.. జన పోరుబాటలో నడుస్తూ.. నూతన సమాజం కోసం జనం దండు కట్టి జనతా సర్కారు రుచి చూపిస్తూ దోపిడి పాలకుల దోపిడీ విధానాలను ఎండగడుతూ నాలుగు దశాబ్దాల క్రితం జగిత్యాల పెద్దపల్లి పల్లెల్లో పుట్టిన రాడికల్స్ పోరు 13 రాష్ట్రాలకు పైగా దండకారణ్యంలో సాగుతూ ఎర్ర దండ్కె ఎగిసిపడుతూ.. ముందుకు సాగుతూనే ఉంది. దోపిడి ప్రభుత్వాలు.. అడవుల ఖనిజ సంపదను దోచుకోవడం కోసం.. జన పోరు బిడ్డలను.. బూటకు ఎన్కౌంటర్ల పేరు ఒక మారుస్తూనే ఉన్నారు... ఇందులో రాడికల్స్ దేవన్న నుంచి మావోయిస్టు మల్లన్న ఎన్కౌంటర్ల పేర హతమార్చినప్పటికీ.. వారి ఆశయాల లక్ష్యాలు... సాగుతున్న సాయుధ రైతాంగ దండకారణ్య నేలల్లో పోరుమొలకల్కె. పీడిత జనుల పోరు దిక్సూచి లవుతునే ఉంటారు.. విప్ల ఉద్యమాల బాటలో వెళ్ళిన వాళ్ళు ఎందుకు వెళ్లారు... ఎందుకు వెళ్లాల్సి వచ్చింది..... అనే ప్రశ్నలకు.. రణం పోరు ఊరు రాణాపురం బిడ్డలు దేవన్న మల్లన్న నాలుగు దశాబ్దాల పోరు జవాబు పేజీలు.. రాణాపురంలో ధనికరైతు కుటుంబంలో పుట్టి జమ్మికుంట ఆదర్శ కాలేజీలో డిగ్రీ చదువుతూ అదే సమయంలో రాడికల్స్ సిద్ధాంతాలకు ఆకర్షితులయ్యారు. 1974-75 వరకు దేశంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించడంతో నేతృత్వంలో నడుస్తున్న సిపిఐ ఎమ్మెల్సీసి ఓసీ అనుబంధ ప్రజా సంఘాల సానుభూతిపరులు నేతలు అజ్ఞాతంలోకి వెళ్లారు. తిరిగి ఇందిరా సర్కారు పడిపోయి జనతా సర్కారు రావడంతో 1976 నుంచి 78 వరకు రాడికల్స్ పోరాటాలు ఊపందుకున్నాయి. జగిత్యాలలో దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన పోరు జగిత్యాల జైత్రయాత్రకు వేదిక అయింది.పెద్దపెల్లి తాలూకాలో ఇది సమయంలో బయపు దేవేందర్ రెడ్డి రానాపూర్ కన్నాల శివారు ఎనిమిది వందల ఎకరాల పరం పోగు భూములలో దొరలు ఆక్రమించిన 1300 ఎకరాల భూములలో ఎర్రజెండాలు పార్టీ రైతు కూలీలచే ఎడ్ల నాగళ్ళు కట్టించి రైతు కూలీలకు అప్పగించారు. దేవన్న ఈ పోరు పెద్దపెల్లి తాలూకాలో 60 గ్రామాలలో రాడికల్స్ సంఘాల నిర్మాణం జరిగేందుకు నాంది పలికింది. వేలాది మంది రైతు కూలీలు యువకులు మహిళలు నాగేటి చాళ్లలో పలుగు పారాపట్టి దేవన్న ముందు నడవగా రైతూలీల దండు కదులుతూ భూస్వాముల దొరల దొరతనాన్ని మట్టి కనిపించడంతో పల్లెలు విడిచి దొరలు భూస్వాములు పట్నాలకు పరారయ్యారు. ఆనాటి ప్రభుత్వాలు సాయుధ పోలీసులను పెద్దపల్లి తాలూకా పల్లెల్లో నింపి అనేక చిత్రహింసలు పెడుతూ నిబంధాన్ని అమలు చేసిన దేవన్నను జనం కంటికి రెప్పలా కాపాడుకున్నారు. 1982 ఫిబ్రవరి 22న ప్రస్తుత ధర్మారం మండలం ఖిల వనపర్తిలో పార్టీ సానుభూతిపరుని ఇంట్లో జ్వరంతో షెల్టర్ తీసుకోగా పోలీసులు భూస్వాములు కుట్ర పని వలపన్ని షెల్టర్ ఇచ్చిన యజమానిని లోబర్చుకొని కోవర్ట్ మార్చి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అప్పటి రామగుండం ఎస్ఐ ప్రకాష్ రెడ్డి అస్వస్థకు గురై జ్వరంతో బాధపడుతున్న బయపు దేవేందర్ రెడ్డిని అరెస్టు చేసే అవకాశం ఉ న్నప్పటికీ తుపాకులతో కాల్చి చంపి ఎన్కౌంటర్ కట్టు కథ అల్లారు. పౌర హక్కుల సంఘాల నేతలు నిజ నిర్ధారణ చేసి బూటకపు ఎన్కౌంటర్లో చంపారని అనాడు రుజువు చేశారు.దేవన్న ఎన్కౌంటర్ నాటికి బాల్యం వీదని ఏ గొలపు మల్లయ్య అలియాస్ కమలాకర్ ఏలియాస్ మధు కోటి అన్ని వసతులు ఉండి తన సుఖాలను వదిలి పేద రైతు కూలీ ప్రజల కోసం పోరాట పిడికిలి ఎత్తి పోరు బాటలో కదిలినందుకు ప్రభుత్వ పాలకుల రాజ్యహింస పాపిస్టు చర్య బాల్యం మనసులో ఆలోచింపజేసింది. ఆ ఆలోచన మనసులో సుదులు తిరుగుతున్న సమయంలోనే అమరుడువైపు దేవేందర్ రెడ్డి జ్ఞాపక విగ్రహాన్ని రానాపూర్ గ్రామంలో అనాటి పీపుల్స్ వారు పార్టీ ప్రతిష్టించింది. భూటకపు ఎన్కౌంటర్లో దేవేందర్ రెడ్డిని చంపిన పాపిస్తూ ప్రభుత్వ పాలకులు దేవన్న స్మారక విగ్రహాన్ని చూసి జడ్చుకున్నాయి. దేవన్న విగ్రహాన్ని ధ్వంసం చేశాయి.. ఇప్పటికి శిధిలాలు ఆఫీస్ కి ప్రభుత్వాల గుర్తు చేసేందుకు మిగిలే, ఉన్నాయి. ఏ గోలపు మల్లన్న ను పీపుల్స్ వార్ పోరు లోకి లాగింది. అమడుదేవన్న ఆశయాలు అడుగులో అడుగు వేశారు. నువ్వు మీసం పొల్లగాడు మల్లన్న పోరు పిడికిలెత్తి సాయి దుడ్కె ఎర్ర బాటలో చత్తీస్గఢ్ దండకారణ్య రగల్ జెండా ఉద్యమానికి మడమ తిప్పని వీర గెరిల్లాగా ఎదిగారు. మావోయిస్టు పార్టీ ఇచ్చిన ప్రతి బాధ్యతలను బొల్స్ వీక్, స్పిర్ట చదువు అధ్యయనం పోరాటం యుద్ధ వ్యూహాలు ప్రతి వ్యూహాలలో పార్టీ నాయకత్వం ఇచ్చిన తర్ఫీదులో విజేతగా నిలుస్తూ మావోయిస్టు పార్టీలో 40 సంవత్సరాల కాలంలో ఆరితేరిన వీర గెరిల్లా యోదునిగా గుర్తించబడ్డారు. నిన్నటి ములుగు ఎన్కౌంటర్లో ఏ గోలపు మల్లయ్య అలియాస్ మధు కమలాకర్ మృతి చెందే వరకు ఈ ప్రాంతంలో అతనుఎవరో తెలవదు.. ఎన్కౌంటర్ అనంతరం.. ఏగులపు మల్లయ్య అలియాస్మధు కమలాకర ఎన్కౌంటర్లో చంపిన తీరుపై బయటికి నోరు విప్పుకున్నా.. గూడు కట్టుకున్న గుండెల్లో... ప్రజల కోసంపోరు బాట పట్టిన మల్లన్న.. మల్లన్న లాంటి జనపోరు బిడ్డల అప్రకటిత హత్యలపై పెదవి దాటని ప్రశ్నలు.. పాపిస్ట్ ప్రభుత్వాల పై దూసుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి. నాకు దేవన్న.. నేడు మల్లన్న.. ఎందుకోసం అమరులయ్యారో ఈ తరం బుద్ధి జీవులు మేధావులు విజ్ఞానవంతులు దేవన్న మల్లన్న లాంటి వాళ్ళ రక్తంతో తడిసిన నేలపై బీటలు వారిన రక్తపు పలకలను తడవడమే ముందున్న కర్తవ్యం అనేది గుర్తించే వాళ్ళు ఎందరో ఉన్నారు. రానాపూర్ నుండి ఎన్కౌంటర్లో పశువులు బాసిన వారందరూ పరిస్థితిల ప్రభావంతో లొంగిపోయిన వారు మరికొందరు. కాగా ఈ ఊరు విప్లవ బిడ్డలకు కన్న ఊరు రాణాపూరు.

# అల్ఫోర్స్ లో ఘనంగా రెండో రోజు చండీ హెూమం




**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 07:** విశ్వ శ్రేయస్సై మరియు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే ప్రధాన ఉద్దేశంతో చండీమాత ఆశీర్వాదంతో అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో రెండవ రోజు అమ్మవారి యొక్క పారాయణ కార్యక్రమం చాలా వైభవంగా రిత్వికుల వేద గోష మధ్య శోభయమానంగా, దేదీప్యమానంగా జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించడం జరిగిందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహింపబడుతున్న టువంటి శ్రీ శతచండీ మహాయాగం పురస్కరించుకొని వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ సృష్టికి కారణమైన చండీమాతను పూజించడం పూర్వజన్మ సుకృతమని మరియు అమ్మవారిని ఆరాధించిన వారికి తప్పనిసరిగా ఫలాలు సిద్ధిస్తాయన్నారు.

# ఏడాదిలో సాధించింది సంతృప్తికరం

లక్ష్మీనరసింహ స్వామి కృపా కటాక్షములతో సాయం డిగ్రీ కళాశాల మనుగడకు వివిధ ఆలయాల నుండి నిధులు పొందానని వివరించారు. పెద్ద పెల్లి సభలో ధర్మపురి దేవస్థానానికి 50కోట్లు, గోదావరి కాలుష్య నివారణకు సీవరేజ్ ప్లాంట్ శుద్ధీకరణకు 17కోట్లు కేటాయించాలని రేవంత్ రెడ్డిని కోరానని, సీఎం సానుకూలంగా స్పందించారని, పత్తిపాక రిజర్వాయర్ కు 509కోట్ల మంజూరికి సిఎం అంగీకరించారని, భూ నిర్వాసితులకు 18కోట్లు పంపిణీ చేశామని, నవోదయ పాఠశాల 25 ఎకరాల స్థలం కేటాయింపుతో కేంద్ర ప్రభుత్వ మంజూరికి సిద్ధం చేశామని వివరించారు. బస్ డిపో, రెవెన్యూ డివిజన్, ఐ టి ఐ కళాశాల వందశాతం సాధించి తీరుతానన్నారు.జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఏడాది కాలంలో ఆరు గ్యారంటీల అమలులో జగిత్యాల జిల్లాలో ఉచిత బస్ ప్రయాణాల ద్వారా 237 బస్సుల వినియోగంతో 110కోట్లు మహిళలకు ఆదా అయిందని, ఆరోగ్యశ్రీ పెంపు వల్ల 18వేల చికిత్సలకు 42కోట్లు లబ్ధి చేకూరిందని, 1,93,000 కరెంటు బిల్లులకు 55కోట్లు ఆదా అయిందని, 5,79,000లు సిలిండర్ల వినియోగానికి 17కోట్లు ఆదా జరిగిందన్నారు.

# రానాపూర్లో ముగిసిన మావోయిస్టు శకం

**-పలువురు ఎన్కౌంటర్లో మృతి**
**-పలువురు లొంగుబాటు**
**మొదటి ఎన్కౌంటర్**
**-బయ్యపు దేవేందర్ రెడ్డి**
**-చివరి ఎన్కౌంటర్**
**వేగోళపు మల్లయ్య**





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 7.** పెద్దపల్లి జిల్లా ఉమ్మడి కమాన్ పూర్ ప్రస్తుత పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామంలో మావోయిస్టుల శకం దాదాపు ముగిసినట్టే. బయ్యపు దేవేందర్ రెడ్డి మొదలుకొని ఏ గోలపు మల్లయ్య వరకు నక్సలైట్ వ్యవస్థ (మావోయిస్టు) పూర్తిగా ముగిసిపోయింది. ఈ రానాపూర్ గ్రామం నుండి ఎందరో భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం భూ పోరాటం చేసి అప్పటి పీపుల్స్ వారిలో చేరారు. ముందుగా రానాపూర్ గ్రామం నుండి బయ్యపు దేవేందర్ రెడ్డి పీపుల్స్ వారిలో చేరగా ఆయనను 1982 ఫిబ్రవరి 22న బొట్ల వనపర్తి వద్ద అప్పటి పోలీసులు ఎన్కౌంటర్ తో మట్టుపెట్టారు. అనంతరం మడిపల్లి కనకయ్య మడిపల్లి కనక లక్ష్మి జగిత్యాల జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందారు. అలాగే మడిపల్లి నరసయ్యను ఆరు మూలశం కర్లను గోదారి బ్రిడ్జి వద్ద ఎన్కౌంటర్ చేసి చంపివేశారు . అలాగే బోదాసు చదివి సైతం ఎన్కౌంటర్లో మృతి చెందాడు. మేకల భూమయ్యను ఓసీపీ వన్ సింగరేణి సంస్థ ఓసిపి కుప్పల్లో ఎన్కౌంటర్ చేసి చంపివేశారు. తాజాగా ఏ గోలపు మల్లయ్యను ఏలియాస్ మధు కోటి ములుగు జిల్లా ఏటూరు నాగారం చల్పక అడవుల్లో డిసెంబర్ 1న ఏడుగురు నక్సలైట్లను ఎన్కౌంటర్ జరగగా మృతి చెందారు. వీరిలో రానాపూర్ గ్రామం చెందిన ఏ గోలపు మల్లయ్య మృతి చెందగా ఇది బూటకపు ఎన్కౌంటర్ అని ఆయన భార్య మీద కోర్టును ఆశ్రయించగా కోర్టు ఆదేశాల మేరకు జూన్ 6న మల్లయ్య మృతదేహం యొక్క ఫోటోలు మరియు వీడియో క్లిప్పింగులు కుటుంబ సభ్యుల మరియు పౌర హక్కుల సంఘం సమక్షంలో తీసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మొదటిగా బయ్యపు దేవేందర్ రెడ్డి అమరుడు కాగా చివరగా ఆ గ్రామంలో మిగిలి ఉన్న ఏకైక నక్సలైట్ మావోయిస్టు మల్లయ్య చివరగా మృతి చెందాడు. అలాగే సుమారు మరో 10 మంది మావోయిస్టులు ప్రభుత్వం ముందు లొంగిపోయారు. ఇక రానాపూర్ గ్రామంలో ఎటువంటి మావోయిస్టులు లేక చివరిసారిగా మల్లయ్య మృతి చెందడం జరిగింది. ఈ గ్రామంలో మొదలైన పీపుల్స్ వారు వ్యవస్థ చివరికి మావోయిస్టు వ్యవస్థతో ముగిసింది.

# ముగిసిన 'ఏగోలపు' ప్రస్థానం...

**మొదటి పేజీ తరువాయి...**కోసం పోరాడుదాం పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప నినాదాలతో రానాపూర్ రానాపూర్ దద్దరిల్లింది. గ్రామస్తుల కుటుంబ సభ్యుల రోదనతో గ్రామం మూగపోయింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా జిల్లా పౌర హక్కుల ప్రధాన కార్యదర్శి మాదర వేణి కుమారస్వామి మాట్లాడుతూ శిల్పాక అడవుల్లో జరిగినది ఎదురు కాల్పులు ఏమాత్రం కాదని ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో ఆహారంలో విష పదార్థం ప్రయోగించి స్పృహ కోల్పోయిన తర్వాత పట్టుకెళ్ళి తీవ్ర చిత్రహింసలు పెట్టి పోలీసులు సమీపము నుండి కాల్చి చంపి ఎన్కౌంటర్ అని బూటకపు ప్రచారాన్ని తెర లేపారని అన్నారు. దండకారణ్యంలో ఉన్న అపారమైన ఖనిజ సంపదనులకు అంబానీలకు అప్పజెప్పడానికి గిరిజనులను తరలించే పాత్రలో భాగంగా అక్కడి గిరిజనులకు వెళ్లగొట్టేందుకు పథకం పని వారికి మద్దతు పలుకుతున్న మావోయిస్టులను ఏరిపారేసే కుట్రలో భాగంగానే మోడీ అమీషాలు చేస్తున్న ఏకపక్ష కాల్పుల్లో భాగంగానే నేడు జరుగుతున్న బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని ప్రజలు, ప్రజాస్వామికవాదులు, బుద్ధి జీవులు బుద్ధి జీవులు , మేధావులు ముక్తకంఠంతో ఖండించాలన్నారు.

# అన్యాయాన్ని ధైర్యంగా ప్రశ్నించాలి

**మొదటి పేజీ తరువాయి...** గురించి, ఎమర్జెన్సీ నెంబర్లను తెలియజేశారు. ఈ సందర్భంగా అత్యవసరంగా 100 కు సైబర్ క్రైమ్, షీ టీం లకు 1930 నెంబర్లకు డయల్ చేయాలని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల టౌన్ ఎస్ఐలుకిరణ్ కుమార్, మన్మధ రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసియా వలస సంఘాల ఐక్యవేదిక డైరెక్టర్‌గా మంద భీంరెడ్డి ఎన్నిక

**-27 దేశాలలో 200 సంఘాలతో నెట్వర్క్ కలిగిన ఎంఎఫ్ఏ**

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

గత ముప్పయి ఏళ్లుగా అంతర్జాతీయ వలస కార్మికుల హక్కుల కోసం పనిచేస్తున్న మైగ్రంట్ ఫోరం ఇన్ ఏసియా (ఎంఎఫ్ఏ) అనే ప్రముఖ సంస్థకు బోర్డు అఫ్ డైరెక్టర్ గా తెలంగాణకు చెందిన ప్రముఖ వలస కార్మిక నేత మంద భీంరెడ్డి ఎన్నికయ్యారు. థాయిలాండ్ దేశంలోని బ్యాంకాక్ లో శనివారం సాయంత్రం జరిగిన ఎంఎఫ్ఏ సర్వ ప్రతినిధి సభలోఎన్నికలు జరిగాయి. ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అనే సంస్థకు భీంరెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు.తూర్పు ఆసియా, ఆగ్నేయ ఆసియా, దక్షిణ ఆసియా నియోజక వర్గాల నుంచి ఇద్దరు చొప్పున ఆరుగు రు డైరెక్టర్ లు ఎన్నికయ్యారు. త్వరలో వీరి నుంచి ఒకరిని చైర్మన్‌గా ఎన్ను కుంటారు.ఈ కమిటీ కాల పరిమితి రెండు సంవత్సరాలు. ఆసియా - పసి ఫిక్ లోని 27 దేశాలలో 200 పై చిలుకు సంస్థలకు ఎంఎఫ్ఏ ప్రాతి నిధ్యం వహిస్తోంది. మైగ్రెంట్ ఫోరం ఇన్ ఆసియా అనేది... వలస కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు సామాజిక న్యాయం కోసం... అట్టడుగు గ్రామ స్థాయిలో పనిచేసే (గ్రాస్ రూట్స్) సంస్థలు, కార్మిక సంఘాలు, విశ్వాస ఆధారిత సమూహాలు (ఫేత్ బేస్డ్ ఆర్గనైజేషన్స్), వ్యక్తిగత హోదాలో పనిచేసే న్యాయవాదుల నెట్వర్క్ తో పని చేస్తుంది. 1994 నుండి ఎంఎఫ్ఏ ఆసియాలో బలీయమైన వలసదారుల హక్కుల నెట్‌వర్క్‌గా అభివృద్ధి చెందింది.



# తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వీనర్‌గా చింతల గంగాధర్

**చురకలు విలేకరి,జగిత్యాల, డిసెంబర్,07 :** తెలంగాణ తొలి దశ మరియు మలిదశ ఉద్యమకారుల సమావేశం ఈరోజు జగిత్యాల నలంద డిగ్రీ కళాశాల లో జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం గారు హాజరయ్యారు ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. జగిత్యాల జిల్లా కన్వీనర్ గా చింతల గంగాధర్ కో కన్వీనర్లుగా చల్ల లక్ష్మన్ ( భీర్పూర్), శనిగారపు రాజయ్య (కోరుట్ల), నాడెం శంకర్ (తాటిపెల్లి), గుంపులు రమేష్ (నేరెల్ల), ఎలిశెట్టి గంగారెడ్డి (కోరుట్ల) ఎల్ల రాజన్న (చల్గల్) తురగ శ్రీదర్ రెడ్డి (రాయికల్) లను నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రంలోని అన్ని కుల సంఘాలను ఏకం చేసి రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఉద్యమకారులు పోటీ చేస్తారని అదేవిధంగా ఫిబ్రవరి 1 మరోసారి పాదయాత్ర చేపడతామని మక్తల్ నుండి వయా కొడంగల్ మీదుగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ దాకా పాదయాత్ర కూడా సాగుతుందని నిరసన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నీ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమస్యగా తీసుకుని వెంటనే తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమకారులకు, ఉద్యమ కళాకారులకు, అమరవీరులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జగిత్యాల వేదికగా తెలియజేశారు. అదే విధంగా రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అధిక మెజార్టీతో గెలవాలంటే తప్పక తెలంగాణ ఉద్యమకారుల సమస్యను నెరవేర్చాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పేట భాస్కర్, సీనియర్ ఉద్యమ నాయకుడు పడాల శ్రీనివాస్, నక్క గంగాధర్ (కేసీఆర్) న్యాయవాది భూమి రమణ, కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్, శనిగారపు రాజేష్, శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.



# కరాటే విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే

**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 7 :** ఉన్నత చదువుల్లో కాకుండా ఆటలలో కూడా విద్యార్థులు రాణించాలని అంతర్జాతీయ కరాటే పరీక్షకు ఎంపికవ్వడం ఎంతో గర్వకారణమని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ లోని కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే బెల్ట్ పరీక్షలో మెట్ పల్లి మండలానికి చెందిన బి.శ్రీదీప్య, ఎస్.హర్శిని,వి.శ్రీకృప,బి. రోహిత్, వి.శ్రీనిధి, ఏ.కృతిక్,బి.చైతన్య బి.హిరణ్య,జి.శ్రికేష్ అను 9మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా తెలంగాణ జపాన్ కరాటే అసోసియేషన్ శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సంజయ్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు,బెల్టులు, పథకాలు విద్యార్థులకు అందజేశారు. అనంతరం కరాటే మాస్టర్లు జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే శిక్షకుడు వంశీ నాయుడు, నవీన్, పవణ్ కళ్యాణ్ లను శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్, సురేందర్, శివా, అరుణ్ అల్రౌండర్ గంగాధర్, కరాటే శిక్షకులు వంశీనాయుడు, నవీన్, పవణ్ కళ్యాణ్, విశ్వతేజ, విశ్వంత్, కరాటే విద్యార్థులు, తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# బాక్సింగ్ జాతీయస్థాయి పోటీల్లో జగిత్యాల వాసికి బంగారు పతకం

**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 7 :** జగిత్యాల జిల్లా చెందిన క్రీడాకారుడు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని దుర్గాపూర్ లో జరుగుతున్న సిఐఎస్ఎఫ్ ఆల్ ఇండియా బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో బంగారు పతకం సాధించారు. గొల్లపల్లి మండలం దమ్మన్నపేటకు చెందిన సిఐఎస్ఎఫ్ పారా మిలిటరీ జవాన్ పాదం మహేందర్ సౌత్ జోన్ నుండి ఆల్ ఇండియా బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొని తన ప్రత్యర్థి ఏర్పోర్ట్ సెక్టర్ క్రీడాకారుడిని రెండవ రౌండ్ లోనే నాకౌట్ చేసి జాతీయస్థాయి బంగారు పథకాన్ని సాధించారు. బాక్సింగ్ క్రీడలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి బంగారు పతకం సాధించిన మొట్టమొదటి క్రీడాకారునిగా ఆయన నిలిచారు. ఈ పథకం సాధించిన ఆయన దేశ రక్షణ కోసం తమ విలువైన ప్రాణాలను త్యాగం చేసిన జవాన్లకు అంకితమిస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తే గ్రామీణ క్రీడాకారులను బాక్సింగ్ లో జాతీయ స్థాయి క్రీడాకారులు తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐఎస్ఎఫ్ స్పోర్ట్స్ ఆఫీసర్ డిప్యూటీ కమాండర్ వికాస్ సింగ్,కోచ్ మైసూర్ ,తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ సెక్రటరీ రవీందర్ ,జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ గువ్వ శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు జలపతి ,రాజు, రాజేందర్, అరుణ్,మహిపాల్, సోని, రవీందర్, టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి అభినందించారు.




## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 7 :** పెద్దపెద్ద ఆసుపత్రిలో అనారోగ్య కారణాల వల్ల బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు సిఎం సహాయనిధి వల్ల ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు.ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలోనికి సంబందించిన 5,617,500 విలువ గల 151 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సంజయ్ స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎల్ఓసిలను అందించిన ఎమ్మెల్యే




**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 7 :** జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు నిరుపేదలు వైద్య చికిత్స చేసుకునే ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా ఎల్ఓసిలు మంజూరు చేయించారు. జగిత్యాల పట్టణ 29 వార్డుకు చెందిన సునీల్ కు మంజూరైన 2లక్షల 50,అయోధ్య గ్రామానికి చెందిన బి. సరోజన 1 లక్ష పదివేలు, జగిత్యాల పట్టణ 35 వార్డుకు చెందిన జి.శైలజ 1 లక్ష 50 వేల రూపాయల విలువగల ఎల్ఓసీలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందచేశారు.తక్షణమే స్పందించి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, కౌన్సిలర్ లు కుసరి అనిల్, పంబాల రాం కుమార్,నాయకులు పాల్గొన్నారు.

## ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 7 :** జగిత్యాల పట్టణంలోని సుబ్రమణ్య స్వామి ఆలయంలో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమాటల శ్రీనివాస్, సామల శేఖర్, ముల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దండి వారం ఉత్సవాలు ప్రారంభం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, డిసెంబర్ 7 :** గొల్లపల్లి మండలం మల్లన్న పేటలో గల శ్రీ మల్లికార్జున స్వామి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దండి వారం పురస్కరించుకొని ఉదయం నుంచి భక్తులు రాక మొదలైంది. సాయంత్రం వరకు కొనసాగింది. సుమారు 15 వేల వరకు భక్తులు తమ మొక్కలు చెల్లించుకున్నారు. మహిళలు తలపై బోనం పెట్టుకొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వివిధ టికెట్ల ద్వారా 65 వేల ఆదాయం సమకూరినట్లు ఫౌండర్ ట్రస్ట్ శాంతయ్య తెలిపారు. ఉత్సవాలలో ధర్మపురి సిఐ బందోబస్తు నిర్వహించారు. జగిత్యాల ఇన్స్పెక్టర్ రాజమౌళి, ఈవో విక్రం తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని, ఎంపీ చిత్రపటాలకు పాలాభిషేకం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 7 :** జగిత్యాల, నిజామాబాద్ లకు నవోదయ పాఠశాలలు మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మెట్ పల్లి పట్టణంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఎంపి అరవింద్ ధర్మపురి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉండే నవోదయ విద్యాలయాల్లో సీట్ రావాలని విద్యార్థులు వారి తల్లి తండ్రులు బలంగా కోరుకుంటారని, అంతటి విశిష్టత కలిగిన నవోదయ విద్య సంస్థలను నిజామాబాద్ పార్లమెంట్ పరిదిలోకి రెండు విద్యాలయాలను ఎంపీ అరవింద్ తీసుకరావడం గొప్ప విషయమని, రెండు నూతన నవోదయ విద్యాలయాలతో పెరిగే సీట్లతో రెండు జిల్లాల విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని, జగిత్యాల జిల్లాకు కేంద్రీయ జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు చేసిన ప్రధాన నరేంద్ర మోడీ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో రెండు నవోదయ విద్యా కేంద్రాలను మంజూరు చేయడంలో ముఖ్య భూమిక పోషించి గత ఎన్నికల్లో వాగ్దానం చేసి మాటకు కట్టుబడి ధర్మపురి అరవింద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి వడ్డెపల్లి శ్రీనివాసన్, పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి, కౌన్సిలర్ చెట్లపల్లి మీనా, నాయకులు దొనికిల నవీన్ , కలికోట శ్రీకాంత్, జుంగిల అనిల్ గౌడ్, బొడ్ల నరేష్, సుంకేట విజయ్, పన్నాల రాఘవరెడ్డి, రమేష్ యాదవ్, ప్రదీప్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుతాం




**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 7 :** మెట్ పల్లి పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ అన్నారు. శనివారం ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా పట్టణంలోని 25,26వ వార్డులలో గల సెంటర్ పాయింట్ల వద్ద ప్రజలు వేసిన చెత్తను తీయించి అక్కడ చెత్త పడేయకుండా ముగ్గులు వేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు దీనిని ఆదర్శంగా తీసుకొని సెంటర్ పాయింట్ల వద్ద చెత్త వేయవద్దని తెలిపారు. పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రజలు సహకరించాలని తెలిపారు. ప్రజలు ఇంటి పరిసరాల్లో ఉన్న ఖాళీ ప్రదేశంలో గానీ రోడ్లపై కానీ చెత్తను పడేయకుండా మున్సిపల్ ఆటోలకు అందివ్వాలన్నారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతూ మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ఇంటి నుండి వెలువడే చెత్తను చుట్టుపక్కల ఖాళీ స్థలంలో గాని, రోడ్లపై గాని, మురికి కాలువలలో గాని చెత్తనువేసి అపరిశుభ్రం చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం,అశోక్, నరేష్, నరసయ్య, ప్రజలు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో రెండు వర్గాలు..

# రెండు కార్యాలయాలు

**-ఆధిపత్యపోరుతో పార్టీలో చీలికలు**

**-అనుచరుల్లో లోపిస్తున్న ఏకాభిప్రాయం**



**చురకలు విలేకరి, మల్లాపూర్, డిసెంబర్ 7 :** మల్లాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలు చీలి... రెండు కార్యాలయాలు పోటా పోటీగా ఏర్పాటు చేసుకున్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలో జువ్వాడి నర్సింగరావు, కల్వకుంట్ల సుజిత్ రావు అనుచరులు రెండు వర్గాలుగా చీలి రెండు కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నారు. ఆధిపత్య పోరు కోసం మరొకరు సేవా కార్యక్రమాలు పార్టీ బలోపేతానికి కంటూ అనుచరుల్లో ఏకాభిప్రాయం లోపిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మల్లాపూర్ మండలంలో రెండు కాంగ్రెస్ పార్టీల కార్యాలయాలుండడం చర్చాంశంగా మారింది. రెండు కార్యాలయాల వల్ల పార్టీకి చెడ్డపేరురావడమే కాకుండా రానున్న ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాష్ట్ర నాయకులకు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తోంది.

## నేడు మాజీ ఎమ్మెల్యే జ్యోతిదేవి సంస్మరణ సబ

**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 7 :** మెట్ పల్లి పట్టణంలోని 23 వ వార్డులో ఆదివారం మాజీ శాసన సభ్యురాలు కొమిరెడ్డి జ్యోతిదేవి సంస్మరణ సభ ఏర్పాటు చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జ్యోతిదేవి స్మస్మరణార్థం ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఏర్పాటు చేయనున్న ఈసంస్మరణ సభకు కొమిరెడ్డి కుటుంబ సభ్యులతో పాటు స్థానిక వార్డు ప్రజలు, అభిమానులు పాల్గొననున్నారని తెలిపారు. పట్టణంలోని కార్యకర్తలు, పార్టీ నాయకులుఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు అభయ్ రాజ్ ఎంపిక



**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 7 :** రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు రాయికల్ మండలం కుమ్మరిపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధా నోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ ఎంపికైనట్లు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు శనివారం తెలిపారు.గత రెండు రోజులుగా జగిత్యాల జిల్లా కేంద్రంలో పురాతన ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో అభయ్ రాజ్ బోధనోపకరణాల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించారు. రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన అభయ్ రాజు కు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జిల్లా విద్యాశాఖాధికారి రాము చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందించారు.ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు,ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు పొన్నం రమేష్,మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, మండల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## దండి వారం ఉత్సవాలు ప్రారంభం

**-భారీగా తరలివచ్చిన భక్తులు**



**చురకలు విలేకరి, గొల్లపల్లి, డిసెంబర్ 7:** గొల్లపల్లి మండలం మల్లన్న పేటలో గల శ్రీ మల్లికార్జున స్వామి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దండి వారం పురస్కరించుకొని ఉదయం నుంచి భక్తులు రాక మొదలైంది. సాయంత్రం వరకు కొనసాగింది. సుమారు 15 వేల వరకు భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు తలపై బోనం పెట్టుకొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వివిధ టికెట్ల ద్వారా 65 వేల ఆదాయం సమకూరినట్లు ఫౌండర్ ట్రస్ట్ శాంతయ్య తెలిపారు. ఉత్సవాలలో ధర్మపురి సిఐ బందోబస్తు నిర్వహించారు. జగిత్యాల ఇన్స్పెక్టర్ రాజమౌళి, ఈవో విక్రం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా అధ్యక్షుడు



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 7 :** ఇటీవలే జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన భీరం రాజేష్ శనివారం హైదరాబాద్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి భీరం రాజేష్ ను అభినందించి, యువజన కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయాలని, ప్రభుత్వ పథకాలకు ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో
## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, డిసెంబర్ 7 :** రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చెయ్యాలని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు పిలుపునిచ్చారు. శనివారం మల్లాపూర్ మండల కేంద్రంలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువ వికాస నిరుద్యోగ సభలో 9వేల ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ తక్కువ కాలంలో ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దామెరా రాజశేఖర్ రెడ్డి, కిసాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, ఏఎంసి మెట్ పల్లి చైర్మన్ కూన గోవర్ధన్, రుత్త నారాయణ, అశోక్ రెడ్డిడ్డి, నిమ్మల రాజు, నారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాయాల్లో పోటీ పరీక్షలకు పుస్తకాలను అందుబాటులో ఉంచాం

**-రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంధాలయాల చైర్మన్ నాగుల సత్య నారాయణ గౌడ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 07 :** గ్రంథాలయాల్లో నిరుద్యోగులకు అవసరమయ్యే పోటి పరీక్షలకు పుస్తకాలను అందుబాటులో ఉంచామని రాజన్న సిరిసిల్ల జిల్లా నాగుల సత్యనారాయణ గౌడ్ తెలిపారు.ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య పార్టీ శ్రేణులతో కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి జిల్లా గ్రంథాలయాల చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తాను రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేసినప్పుడు మీరందరూ చేదుడు వాదోడుగా సహకరించినట్లు ఇప్పుడు కూడా అందరూ సహకరించాలని మీ సహకారం మీ ప్రోత్సాహం నేను ఎప్పుడూ మరువలేనన్నారు.తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని స్వయంగా కలిసి రాష్ట్రస్థాయి పదవి ఇవ్వాలని కోరగా ప్రస్తుతానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ,సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి గార్ల ప్రోత్సాహంతో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. వేముల వాడ పట్టణంలో గ్రంథాలయమును వారం రోజుల లోగా పూర్తిచేసి ప్రారంభిస్తామని అందులో విద్యార్థులకు పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. జిల్లాలోని 9 గ్రంథాలయాలలో 6 గ్రంథాలయాలకు సొంత భవనాలు ఉన్నాయని మిగతా మూడు గ్రంథాలయాలకు సొంత భవనాలు లేనందున స్థల సేకరణ జరిగిందని త్వరలోనే సొంత భవనాలు నిర్మించడానికి భూమి పూజ చేసి తన హయాంలోగా పూర్తి చేస్తానన్నారు. జిల్లాలోని గ్రంథాలయాలలో ఇంకా ఏం చేయాలో సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు.ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా ఈ నెల 9వ తేదీన వీర్నపల్లి మండల కేంద్రంలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేసుకోబోతున్నామన్నారు.దాతలు కొందరు శనివారం జిల్లా గ్రంథాలయానికి బుక్స్ డొనేట్ చేశారని ఇంకా ఎవరైనా దాతలు ఉంటే డొనేట్ చేయవచ్చు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తాను పార్టీకి పనిచేయడం వల్లనే పార్టీ నన్ను గుర్తించి జిల్లా గ్రంథాలయాల చైర్మన్ ను అయ్యే అవకాశం ఇచ్చిందని అయినా గుర్తు చేశారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీ సర్పంచులుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రాణించాలని అందుకు గట్టిగా సమిష్టిగా పని చేస్తే అన్ని సీట్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవచ్చునని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉండి ఏ పని ఉన్న సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ జిల్లా కార్యదర్శి పందిళ్ళ లింగం గౌడు మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మిత్ర మండలి అధ్యక్షుడు గూడా విజయ్ వంగ మల్లారెడ్డి, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామ్ రెడ్డి , మాజీ సర్పంచులు పడిగెల రవీందర్ గుప్తా కదిరే శ్రీనివాస్ గౌడ్ డైరెక్టర్లు శెట్టి పల్లి బాలయ్య , గణేష్ నాయక్ మండే శ్రీనివాస్ యాదవ్ పట్టణ అధ్యక్షులు చిన్ని బాబు మండల యూత్ ఉపాధ్యక్షులు భానోత్ రాజు నాయక్ నాయకులు గుర్రపు రాములు, గంట బుచ్చ గౌడ్ కొత్తపల్లి దేవయ్య బండారి బాల్ రెడ్డి రోడ్డ రామచందర్ పుల్లయ్య గారి తిరుపతి గౌడ్ గంట వెంకటేష్ గౌడ్ బుచ్చి లింగి సంతోష్ గౌడ్, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్ ఇమోం బాయ్ సిరిపురం మహేందర్, అనవేని రవి యాదవ్, నంది కిషన్ పట్టణ యూత్ అధ్యక్షులు నవాబ్ ఎల్లా గౌడ్ , రమేష్ గౌడ్, అందే సతీష్, సోషల్ మీడియా ప్రతినిధి బి పేట రాజ్ కుమార్ , ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించిన బాల్రెడ్డి

**-ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్ల బాల్రెడ్డి**

**చురకలు విలేకరి,ముస్తాబాద్ ,డిసెంబర్ 7 :** ముస్తాబాద్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గూడెం గ్రామానికి చెందిన బోప్ప దామోదర్ మరియు ముస్తాబాద్ పట్టణానికి చెందిన తాళ్ల విజయ్ రెడ్డి, ముస్తాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా రంజాన్ నరేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్ల బాల్రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపి అనంతరం శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్ల బాల్రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని యూత్ కాంగ్రెస్ ను బలోపేతానికి కృషి చేయాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని,ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి ప్రతిపక్షాన్ని అడ్డుకోవాలని కోరారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..తమ



విజయానికి కృషిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ ఇకపై మరింత కష్టపడి పార్టీ బలోపేతాని కృషి చేస్తాం అని అన్నారు. యువతను ముందుండి నడిపిస్తామని అన్నివేళలా అందుబాటులో ఉండి యూత్ కాంగ్రెస్కు శాయశక్తుల ముందుండి నడిపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, తాజా మాజీ జెడ్పిటిసి గుండం నరసయ్య, అంజన్రావు,ఉచ్చిడి బాల్రెడ్డి,భాను మిడిదొడ్డి పాల్గొన్నారు.

# మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులకు సన్మానం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 7 :** ఎల్లారెడ్డిపేట మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఓటింగ్ ద్వారా విజయం సాధించిన గుండారం గ్రామానికి చెందిన బానోతు రాజు నాయక్ ఓటింగ్ ద్వారా విజయం సాధించిన మరో ఉపాధ్యక్షుడు బండలింగంపల్లి గ్రామానికి చెందిన రాజి రెడ్డిని శనివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య పార్టీ శ్రేణులు కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో , ఏఎంసి వైస్ ప్రసిడెంట్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ మల్లారెడ్డి బండారి బాల్ రెడ్డి, గణేష్ నాయక్ మెండే శ్రీనివాస్ యాదవ్ శెట్టిపల్లి బాలయ్య రవీందర్ గుప్తా, ఎల్ల గౌడ్ గుర్రపు రాములు ఉల్లిఎల్లం ఉన్నారు.



# శ్రీ ఆంజనేయం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 07 :** వీణవంక మండలంలో ఆటో, క్యాబ్, టాటా ఏసీ బంద్ విజయవంతం చేశారు. శనివారం మండలంలో ఉన్న ఆటో, క్యాబ్, టాటా ఏసీ, బంద్ లో స్వచ్ఛందంగా చేపట్టారు.తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పాటు గడుస్తున్న ఫ్రీ బస్సు వల్ల నష్టపోతున్న ఆటో , క్యాబ్ ,టాటా ఏసీ ,డ్రైవర్ల కు ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయకపోవడం సిగ్గుచేటు విమర్శించారు , గత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలన లాగానే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కూడా ఉందని గుర్తు చేశారు, గ్రామీణ ప్రాంత యువకులు ఉద్యోగాలు లేక ఉపాధి కొరకు ఆటో, టాటా ఏసీ ,క్యాబ్ కొనుగోలు చేసి ఉపాధి పొందుతున్నారని ఇప్పుడు ఫ్రీ బస్సు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల పూర్తిగా వారి ఉపాధి పోయిందని తెలిపారు, ఇప్పటికైనా ఎన్నికల హామీని ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అమలు చేయాలని కోరారు, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ,ధరలు తగ్గించి జిఎస్టి లోకి తీసుకోవాలని, ఇప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా 60 మంది ఆటో డ్రైవర్లు గుండెపోటు, మరియు ఆత్మహత్య చేసుకున్నా ప్రతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు ప్రతి కుటుంబానికి చెల్లించాలని డిమాండ్ చేశారు, డ్రైవర్లకు నష్టం చేసే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు రెడ్డిరాజుల రవీందర్, ఉపాధ్యక్షులు వంగ రమేష్, మోటం సారయ్య,గెల్లు మల్లయ్య, కోటీశ్వర్,మోటం శ్రీనివాస్, దాసారపు కుమార్, రాయిశెట్టి నారాయణ,మహ్మద్ రజాక్, మిట్టపల్లి రాజు, గాజుల కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.జి-3, ఎపిఎ ఏరియాలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 7 :** సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకల్లో భాగంగా గోదావరిఖని మనో చైతన్య సంస్థ, పరిసర గ్రామాలు, పాఠశాలల నుండి హాజరైన దివ్యాంగులకు మ్యూజికల్ చైర్, బాల్ ఇన్ ద బాస్కెట్, త్రో బాల్ మొదలగు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో దివ్యాంగులు పాటలు పాడుతూ, నృత్య ప్రదర్శనలు చేసి అందరినీ అలరించారు.ఇట్టి కార్యక్రమానికి డైరెక్టర్ ఇ%డ%ఎం మరియు ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భగవంతుడు సృష్టించిన ప్రపంచంలో అందరు సమానమని, దివ్యాంగులను చిన్నచూపు చూడకూడదని అన్నారు. వివిధ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అలాగే వేడుకల్లో పాల్గొన్న దివ్యాంగులందరికి కూడా జ్ఞాపికలను అందజేశారు.ఆ తరువాత ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమం లో భాగంగా దివ్యాంగులందరికి భోజన వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, కార్పోరేట్ భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ రఘురాం రెడ్డి, రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.టి.రావు, బి.శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి వడ్లకొండ సునీల్ ప్రసాద్, మనో చైతన్య సంస్థ ఇంచార్జ్ కృష్ణ కుమార్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన ముస్లిం, మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**-సయ్యద్, పఠాన్, మొగల్, శాఫాయి తెగలను సైతం బిసిఈ లో కలపండి**
**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు వినతిపత్రం**



**చురకలు ప్రతినిధికరీంనగర్, డిసెంబర్ 7 :** జనాభా ప్రాతిపదికన దామాషా ఆధారంగా ముస్లిం మైనార్టీలకు తెలంగాణ రాష్ట్రంలో 12% విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుసేన్ బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. సయ్యద్, పఠాన్, మొగల్, షాఫాయి అనే ముస్లిం తెగలను ఏప్రాతిపదికన 4శాతం రిజర్వేషన్ల నుంచి తొలగించారో స్పష్టం చేయాలని, ఎలాంటి కారణం లేకుండా కేవలం ఒకే ఒక్క షేక్ తెగతో పాటు కొన్ని ముస్లిం తెగలను మాత్రమే అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ముస్లింలను సంతృప్తి పరచడానికి 10శాతం అని చెప్పి, 4శాతమే రిజర్వేషన్లు కల్పించి, పైన తెలిపిన నాలుగు మెజారిటీ తెగలను 4శాతం బీసీఈ రిజర్వేషన్ల కల్పన నుంచి పక్కన పెట్టడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ.. ఏఐఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆపార్టీ కార్పొరేటర్లు నాయకులు బీసీ కమిషన్ చైర్ పర్సన్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో స్థానిక సంస్థల రిజర్వేషన్లు కల్పనపై నిర్వహించిన బీసీ కమిషన్ బహిరంగ విచారణకు హాజరై ముస్లింల ఆవేదనను వినిపించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల తరహాలో బీసీ బి నీ మినహాయించి ముస్లింల అందర్నీ బీసీఈలో కలపాలని డిమాండ్ చేశారు. గత 20సంవత్సరాలుగా కేవలం ఒకే ఒక్క షేక్, మహమ్మద్ తెగలకు సంబంధించిన వారితో పాటు కొన్ని సంచార జాతుల వారికి ఈ బీసీ రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని ముస్లింలలో సయ్యద్, పఠాన్, మొగల్, షాఫాయి తెగలకు సంబంధించిన వారు మెజార్టీగా పేదరికంలో దారిద్ర రేఖకు దిగువన ఉండి దుర్భర జీవితం గడుపుతున్నారని, ఈ నాలుగు తెగలలో పేదలుగా ఉన్న వారిని గుర్తించి బీసీలు రిజర్వేషన్లు కల్పించాలని, చాలావరకు ఈ నాలుగు తెగలకు సంబంధించిన వారు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. బీసీబి ముస్లిం తెగ వారిని బీసీఈ లో సర్టిఫికెట్లు పొందడాన్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్, రెవెన్యూ యంత్రాంగం దృష్టి సారించి నిరోధించేట్లు తక్షణ కర్తవ్యంగా చర్యలు చేపట్టాలని కోరారు. బీసీబీ రిజర్వేషన్లో చదువుకొని కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే బీసీఈలో దొంగ చాటున సర్టిఫికెట్లను పొందడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు, ఇందులో కొంతమంది రెవెన్యూ అధికారులు లంచాలు పుచ్చుకొని సరైన విచారణ జరపకుండానే బిసిబి ముస్లిం తేగవారిని బీసీఈ లో సర్టిఫికెట్ ఇస్తున్నారని, దీనిని తీవ్రంగా పరిగణించాలని కోరుతూ తన అభిప్రాయాన్ని బీసీ కమిషన్ ఎదుట వెల్లడించారు. తక్షణమే స్పందించిన బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వర రావు ఎంఐఎం పార్టీ చేసిన విజ్ఞప్తులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. సయ్యద్, పఠాన్, మొగల్, షాఫాయి తెగలను బీసీఈ లో కలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నివేదిస్తామన్నారు. అలాగే బీసీబి ముస్లిం తెగకు సంబంధించిన వారిని బిసిఈ లో సర్టిఫికెట్లు పొందకుండా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తామని, కరీంనగర్ జిల్లాలో సైతం ఈసర్టిఫికెట్లు తప్పుదోవలో తీసుకోకుండా నిరోధించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్లు గులాం అహ్మద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ,ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ, ఖమరుద్దీన్, కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, కోశాధికారి ఇబ్రహీం, కోకార్పొరేటర్లు అలీ బాబా, అజర్ దబీర్, 3వ డివిజన్ అధ్యక్షుడు ఎండి సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి : డైరెక్టర్ ఇ&ఎం ,ఆపరేషన్స్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 7 :** యంత్రాలను పూర్తిస్థాయి లో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని డైరెక్టర్ఇ&ఎం మరియు ఆపరేషన్స్ శ్రీడి.సత్యనారా యణ రావు అన్నారు.శనివారం అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఆవరణలో 11 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన విశ్రాంతి గదిని, అలాగే నూతనంగా సుమారు 22 కోట్ల రూపాయలతో కొనుగోలు చేసిన జిసిఎల్ 215 కు చెందిన రెండు ఎఫ్ బి ఎల్ (డీజిల్) యంత్రాలను డైరెక్టర్ ఇ&ఎం మరియు ఆపరేషన్స్ శ్రీ డి.సత్యనారాయణ రావు ప్రారంభిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని అన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి వెనుకాడదని ఈ విశ్రాంతి గదిని ఉద్యోగులు సద్వినియోగం చేసు కోవాలని, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, కార్పోరేట్ భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ రఘురాం రెడ్డి,



గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ కె.రాజుకుమార్, డిప్యూటి జనరల్ సెక్రటరీ వై.వి.రావు, ప్రాతినిధ్య సంఘం బ్రాంచ్ సెక్రెటరీ సత్రం సమ్మయ్య, ఏరియా ఇంజినీర్ యాదయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, మేనేజర్ కోరెం జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, సివిల్ డిజియం బి.రాజేంద్రకుమార్, అధికారులు వేణు కుమార్, రవిచంద్ర, గుర్తింపు, ప్రాతి నిధ్య సంఘాల ఫిట్ కార్యదర్శులు కె.శ్రీనివాస్, కొమురయ్య, పాల్గొన్నారు.

# ఏ గోలపు మల్లయ్య అంతిమయాత్ర ఊరేగింపు

**-ఎర్రజెండాలతో రెప రెప లాడిన రానాపూర్**
**-కన్నీరు మున్నీరైన గ్రామ ప్రజలు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 7 :** ఆ గ్రామంలో ప్రతి ఇంటికి తాళం...ఊరంతా ఎర్రజెండాల తో కదిలిన వేళ.. అమరుడైన వేగోళపు మల్లయ్య శవ యాత్ర అమర్హై నినాదాలతో హెూరెత్తిన రాణాపూర్... పెద్దపల్లి జిల్లా ఉమ్మడి కమాన్ పూర్ ప్రస్తుత పాలకుర్తి మండలం రానాపూర్



గ్రామంలో అశ్రునయనాల మధ్య మావో యిస్టు వేగోళము మల్లయ్య అంతిమ యాత్ర కొనసాగింది. భారీ ఎత్తున జన సమూహం మధ్య ఎర్రజెండాలు రెపరెపలాడగా గ్రామమంతా ఎర్ర సముద్రంలో మారింది. విప్లవ గీతాల మధ్య మల్లయ్యను రానాపూర్ గ్రామంలోని దేవనపల్లె నడింపల్లి ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాల్లో భారీ ఎత్తున ఊరేగించారు. మధ్యలో విప్లవ గీతాలతో ఆలపిస్తూ గ్రామంలోని పురవీధుల్లో మల్లయ్య శివయాత్ర కొనసాగింది. గ్రామంలోని ప్రజలంతా తమ తమ ఇండ్లకు తాళాలు వేసుకొని మల్లయ్య శవయాత్రలో పాల్గొన్నారు. ఎటు చూసినా గ్రామంలో ప్రజలు మౌనం తప్ప కన్నీరు తప్ప ఏమి కనిపించడం లేదు. దూర ప్రాంతాల నుండి మాజీ మావోయిస్టులు పౌరహక్కుల నేతలు తదితరులు హాజరై అంతిమయాత్రలో పాల్గొన్నారు. మల్లయ్య అమర్హై అంటూ నినాదాలు చేశారు. రానాపూర్ గ్రామంలో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. అంతిమయాత్ర చెరువు కట్ట వరకు కొనసాగింది. ఎటు చూసినా మహిళలు కన్నీటి పర్యంతం తప్ప ఏమీ కనిపించడం లేదు. మల్లయ్య అంతిమయాత్ర అశ్రునయనాల మధ్య కొనసాగింది. అలాగే మల్లయ్య భార్య మీనా ట్రాక్టర్ ఇంజన్ పై కూర్చొని ఊరేగింపులో పాల్గొన్నది.

## బూటకపు ఎన్కౌంటర్లతో ఉద్యమాన్ని ఆపలేరు

**-పౌర హక్కుల సంఘం నాయకులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 7 :** బూటకపు ఎన్కౌంటర్లతో ఉద్యమాన్ని ఆపలేరని పౌరహక్కుల, అమరవీరుల, ఇతరత్రా నాయకులు వ్యాఖ్యానించారు. ఈ మేరకు శనివారం పెద్దపల్లి జిల్లా ఉమ్మడి కమాన్ పూర్ ప్రస్తుత పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామంలో జరిగిన వేగోళపు మల్లయ్య సంతాప సభలో మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యమం పేరుతో అమాయకులను బలి తీసుకుంటున్నారని ఆరోపించారు. బూటకపు ఎన్కౌంటర్ల పేరు ఎంతమందినో తమ పొట్టను పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్ ఎన్కౌంటర్ కాదది ప్రభుత్వ హత్యలేనని వారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని వారన్నారు. ఉద్యమాలను అణగదొక్కే ప్రక్రియను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని వారు అన్నారు. అలాగే ఏ గోలపు మల్లయ్య ఎలియాస్ మధు పార్టీని బలోపేతం చేసేందుకు తెలంగాణలో వచ్చిన వేళ ఆయనను పట్టుకొని చంపడం సరికాదని వారు ఆరోపించారు. మల్లయ్య ప్రస్థానం జగిత్యాల జిల్లాలో ప్రారంభమై ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముగిసిందని ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మల్లయ్యను ఏనాడు ప్రజలు మరువరని అన్నారు. ఈ అంతిమయాత్రలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ రావు, రాజకీయ సముదల కమిటీ బల్ల రవీంద్రనాథ్, అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పద్మ కుమారి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శాంతక్క శోభక్క విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలస్వామి రాజయ్య గౌడ్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ ,జిల్లా సహాయ కార్యదర్శి నారా వినోద్ . అరిగెల పద్మక్క,పుల్ల సుచరిత ,రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య జిల్లా కోకన్వీనర్ గార్ల మల్లేష్, తెలంగాణ రైతు కూలీ సంఘం టి రత్నకుమార్, రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్, సామాజిక ఉద్యమకారులు ఏనుగు మల్లారెడ్డి ,సి ఎల్ సి ఈ సి మెంబర్ బండారి రాజాలింగో రెడ్డి ,రాజుల సంపత్ ,ఏఐఎఫ్ రాష్ట్ర నాయకులు మాతంగి రాయమల్లు, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్ ,మంచినీళ్ల లింగన్న, పద్మ పర్వతాలు, రామేళ్ళ బాపు, దళిత దిబ్రేషన్ ఫ్రెండ్ జిల్లా కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎరుకల రాజయ్య, ఆరేలి కొమురయ్య గౌడ్, పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ విద్యార్థినికి అరుదైన గౌరవ పురస్కారం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 7 :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్ కు చెందిన పొన్నం సాయ కీర్తి గౌడ్ అరుదైన గౌరవం దక్కింది. వివరాలకు వెళితే ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ వ్యవసాయ కాలేజీలో శుక్రవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది మురము అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గోల్డ్ మెడల్ అందుకుంది. ఆమె సాయి కీర్తి ఎమ్మెల్సీ అగ్రికల్చర్ విభాగంలో ప్రధమ శ్రేణి సాధించి బంగారు పతకం అందుకుంది ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు గురువుల అత్యుత్తమ బోధన వల్లే తన గౌరవం దక్కిందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పొన్నం రేణుక ముక్తేశ్వర్ గౌడ్లు మాట్లాడుతూ తమ కూతురు విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తమ కూతురు పీజీ చదువులు ప్రాక్టికల్లో క్షేత్రస్థాయిలో కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించడం జరిగిందని దీనికి సహకరించిన అప్పటి సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సాయి కీర్తికి ఈ గౌరవం దక్కడం పట్ల గ్రామస్తులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాం కాబట్టే విజయోత్సవాలు జరుపుకుంటున్నాం




**చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 07:** గడచిన ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ పార్టీ అవకాశం కల్పిస్తుందని కరీంనగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. కరీంనగర్ నియోజక వర్గ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సభ సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన ఇందిరా గార్డెన్ లో జరిగింది. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను చూసి బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక కుళ్లు కుతంత్రాలతో చేస్తున్నటువంటి అబద్ధాల ప్రచారాలను ఖండించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినటువంటి కార్పొరేటర్లు గతంలో కాంగ్రెస్ లో వివిధ హోదాలలో పని చేసినవారేనని మీకు ఉన్నటువంటి అనుభవాన్ని పార్టీ ఆయా డివిజన్లో బలోపేతం దిశగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి ప్రతి కార్యక్రమంలో మీరే ముందుండి నడిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా ఉన్న గంగుల కమలాకర్ గతంలో మంత్రిగా అవినీతి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి ఈరోజు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు చ ూ డ లే క పో త ు న్నా య ు ని ఓర్వలేకపోతున్నాయని దుయ్యబట్టారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన కేబుల్ బ్రిడ్జ్, డైనమిక్ లైటింగ్ సిస్టం ఈరోజు కళా విహీనంగా మారడానికి కాంగ్రెస్ పార్టీ కారణం కాదని, గంగుల కమలాకర్ మంత్రిగా ఉన్నప్పుడు, అశాస్త్రీయంగా, నాసిరకంగా జరిగిన పనులే బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన పాపాలకు నిదర్శనమన్నారు. కూడల్ల సుందరీకరణ పనుల్లో ఇష్టానుసారంగా అంచనాలు పెంచేసి కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని లూటీ చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులదన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని చెప్పారు. అందరం కలిసికట్టుగా పార్టీ బలోపేతం కోసం పని చేద్దామని, బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలుగా చేసిన అవినీతి భాగోతాలను ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ఎంపీగా ఉన్న బండి సంజయ్ గడచిన ఐదు సంవత్సరాలలో ఒక్క రూపాయి నిధులు తేకపోగా, ఇప్పుడు ఏడాది కాలంగా మంత్రిగా ఉండి కూడా కరీంనగర్ జిల్లాకు ఏం నిధులు తీసుకొచ్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపీగా ఉన్నప్పుడు నిధులు తీసుకురావడం సాధ్యం కానీ బండి సంజయ్ కి, కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు కూడా సాధ్యం కాదా అని ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లాకు రూపాయి నిధులు తీసుకురాని బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ మీద చార్జిషీట్ పేరుతో రావడం సిగ్గుచేటన్నారు. మనమంతా కలిసికట్టుగా బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు ఖండిస్తూ, ప్రజలను ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి చైతన్య పరచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,

# విద్యావేత్తకు అవకాశం ఇవ్వండి

**- వీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ**

**- సిరిసిల్ల, వేములవాడ గ్రంధాలయాల్లో వూట్కూరి రవీందర్ రెడ్డి ప్రచారం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 7 :** ఉద్యోగ,నిరుద్యోగ విద్యారంగ సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న అల్ఫో ర్స్ నరేందర్ రెడ్డికి రానున్న కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఆయన సోదరుడు ఊట్కూరు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు... శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రం, వేములవాడ లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు.. జిల్లా గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని.. రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి.. తన వంతుగా చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు... రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తున్నారని..వెల్లడించారు.. దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం లోకి గ్రంథాలయాలకు వచ్చి చదివుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు... ఓటు నమోదు చేసుకొని పట్టభద్రులు డిసెంబర్ 9 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాలని.. నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు..

# వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించిన,నంబర్లు తొలగించినా కేసులు




**చురకలు విలేకరి, ముస్తాబాద్, డిసెంబర్ 7:** వాహనాలకు నంబర్లు తొలగించిన,ఏర్పడకుండా మార్ఫింగ్ చేసిన చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ముస్తాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ సమయంలో నంబర్ ప్లేట్ కనపడకుండా తొలగించబడిన వాహనదారునిపై చీటింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని సి.ఐ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....శుక్రవారం రోజున ఉదయం ఆరుగంటలకు ముస్తాబాద్ ఎస్.ఐ తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా మహేంద్ర బొల్లెర్రో వాహనం యొక్క నెంబర్ ప్లేట్ ను ఏర్పడకుండ రెండు అక్షరాలను తీసేసి నా వాహనం వస్తుండగా పోలీస్ వారు అట్టి వాహనంను ఆపగా దాని డ్రైవర్ కొంచెం దూరంలో పోలీస్ వారిని చూసి ఆపి వాహనంను అక్కడే వదిలి పెట్టి పారిపోగా ఎస్.ఐ అట్టి వాహనం తనిఖీ చేసి సెజ్ చేయగా,వాహన నెంబర్ ప్లేట్ ను ఏర్పడకుండా అక్షరాలు తీసేసి నడుపుతు పారిపోయిన డ్రైవర్ పై చీటింగ్ కేసు నమోదు చేసి విచారిస్తున్నాము అని తెలిపారు. జిల్లాలో నెంబర్ లేకుండా కానీ నంబర్ ప్లేట్ ఏర్పడకుండా ఏదైనా అడ్డుపెట్టిన,సగం నంబర్లు తొలగించి వాహనం నడిపితే చీటింగ్ కెసులు నమోదు చేయడం జరుగుతుందని వాహనదారులకు సిరిసిల్ల రురల్ సి.ఐ మొగిలి తెలిపినారు.

# ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వీనర్‌గా గంగాధర్



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 7:** తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమకారుల సమావేశం శనివారం జగిత్యాల నలంద డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం హాజరయ్యారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కమిటీ ఏర్పాటు చేశారు. జగిత్యాల జిల్లా కన్వీనర్ గా చింతల గంగాధర్ కో కన్వీనర్లుగా చల్ల లక్ష్మన్ ( బీర్పూర్), శనిగారపు రాజయ్య (కోరుట్ల), నాడెం శంకర్ (తాటిపెల్లి), గుంపులు రమేష్ (నేరెల్ల), ఎలిశెట్టి గంగారెడ్డి (కోరుట్ల) ఎల్ల రాజన్న (చల్గల్) తురగ శ్రీదర్ రెడ్డి (రాయికల్) లను నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, ఫిబ్రవరి 1 మరోసారి పాదయాత్ర చేపడతామని, మక్తల్ నుండి వయా కొడంగల్ మీదుగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వరకు పాదయాత్ర సాగుతుందన్నారు. ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమస్యగా తీసుకుని వెంటనే తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమకారులకు, ఉద్యమ కళాకారులకు, అమరవీరులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పేట భాస్కర్, సీనియర్ ఉద్యమ నాయకుడు పడాల శ్రీనివాస్, నక్క గంగాధర్, న్యాయవాది భూమి రమణ, కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్, శనిగారపు రాజేష్, శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లిలో అభాగ్యులకు దుప్పట్లు పంపిణి చేసిన అడ్లూరి అభిమాన సంఘం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 7.** సేవే లక్ష్యం, ప్రేమే మార్గం. అభా గ్యులకు అండ, అడ్లూరి సేవలు అనేనినాదంతో ఎండపల్లి మండ లం గుల్లకోట గ్రామానికి చెందిన అమరగొండ సత్యనారాయణ గౌడ్ సారధ్యంలో ఏర్పడిన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్అభిమా నుల తెలంగాణ రాష్ట్ర సంఘం తమసేవాకార్యక్రమాలను ప్రారం భించింది.దీనిలో భాగంగా ఈ నెల 2 న ధర్మపురిలో సుమారు 500 మంది అభాగ్యులకు విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేయనున్నట్లు సత్యనారాయణ గౌడ్ తెలిపారు. శనివారం ఈయన కొంతమంది అబాగ్యులకు చర్లపల్లి లో దుప్పట్లు పంచి ఉదారతను చాటుకున్నారు. ఇలాంటి సేవలు అందించేందు కు కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో గొర్రెలు మృతి



**చురకలు విలేఖరి, ముస్తాబాద్, డిసెంబర్ 7 :** ముస్తాబాద్ మండలం, చీకోడ్ గ్రామానికి చెందిన బొమ్మెన దేవయ్య ఉన్న రెండు గొర్రెలు మేత మేస్తూ ట్రాన్స్ ఫార్మర్ దగ్గరకు రాగా గొర్రెలకు షాక్ కొట్టగా అక్కడికక్కడే మృతి చెందాయి.గొర్రెలను కాస్తూ జీవ నం సాగిస్తున్నానని, విద్యుత్ అధికా రులు స్పందించి తనకు నష్టపరిహా రాన్ని చెల్లించాలని ఆవేదన వ్యక్తం చేసిన బాధితుడు.

# ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వానికి నివేదిక



**చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 07:** రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుపై వివిధ సంఘాల నుంచి వచ్చిన వినతులను అన్ని కోణాల్లో పరిశీలించి ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్, రిటైర్డు ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వర రావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లు, దామాషాపై రాజకీయ పార్టీలు, వివిధ సంఘాలు, ప్రజల నుంచి ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా అభ్యర్థనలు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్ శనివారం కరీంనగర్ వచ్చింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో కమిషన్ సెక్రటరీ బి. సైదులు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమేష్, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రతినిధుల నుంచి 25 విజ్ఞప్తులు స్వీకరించారు.అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ ఉన్నారు. విశ్వబ్రాహ్మణులు, కుమ్మరి శాలివాహన సంఘం, బీసీల్లో ఉన్న ముస్లిం మైనారిటీలు, రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం ఫకీర్, ముదిరాజ్, తెనుగు ముదిరాజ్, ముస్లింలలో అంతర్భాగమైన దూదేకుల సంఘం, రజక సంఘం, గౌడ సంఘం, యాదవ సంఘం, బీసీ యువజన సంఘం, కురుమ తదితర సంఘాల ప్రతినిధులు, నాయకులు కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం అందించారు. రాజకీయంగా వెనుకబడి ఉన్నామని, ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని ఆయా సంఘాల ప్రతినిధులు కోరారు. బీసీ ముస్లింలకు కూడా రిజర్వేషన్లు వర్తింపజేయాలని ఎంఐఎం నాయకులు వినతి పత్రం అందించారు.తమలో ఉన్న ఐదు కులాలను ఒకటిగానే పరిగణించాలని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వినతి పత్రం అందించారు.ఈ. డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్ కోటాతో తాము తీవ్రంగా నష్ట పోతున్నామని.. దీనిని రద్దు చేయాలని పలు బీసీ సంఘాలు కోరాయి. అనంతరం కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు ఎలా ఉండాలో హైకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం ఈ కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు.ఇప్పటికే కమిషన్ 9 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి ప్రజలు, పార్టీల నుంచి అభిప్రాయాలు సేకరించిందన్నారు. బీసీలు ఏ విధంగా ఉన్నారు వారి రాజకీయ స్థితిగతులపై నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. బీసీల్లో కొందరికే రిజర్వేషన్లు అందుతున్నాయని.. బీసీలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కొన్ని సంఘాల వారు తమ దృష్టికి తీసుకొచ్చారని వివరించారు.జనాభా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయా సంఘాల ప్రతినిధులు కోరినట్లు తెలిపారు.ఇంటింటి సర్వే వివరాలు వచ్చిన తరువాత ప్రభుత్వానికి తుది నివేదిక అందిస్తామని చైర్మన్ పేర్కొన్నారు.అంతకుముందు ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద కమిషన్ చైర్మన్, సభ్యులకు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ స్వాగతం పలికారు.

# కొత్త రేషన్ కార్డు ఇచ్చే దమ్ము ధైర్యం లేని చేతగాని దద్దమ్మ ప్రభుత్వం



**చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 07:** తెలంగాణ రాష్ట్రంలో మారింది పాలకులేనని, గత బిఆర్ఎస్ అడుగుజాడల్లో కాంగ్రెస్ నడుస్తుందని , పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దొందు దొందేనని, రాష్ట్ర పాలనలో మార్పు రాలేదని, ప్రజల బతుకులు మారలేదని, మాయ మాటలు మోసపూరిత వాగ్దానాలతో హామీలతో ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబా ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రోజున శాతవాహన యూనివర్సిటీ నుండి టవర్ సర్కిల్ వరకు భారీ వాహన ర్యాలీ చేపట్టి సభ నిర్వహించారు. ఇట్టి ర్యాలీ, సభకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికారం కోసం అడ్డగోలు హామీలు, గ్యారంటీలను ఇచ్చి, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రజల తరఫున బిజెపి పోరుబాట చేపట్టిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతుందని, వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఏ ఒక్క గ్యారెంటీనైనా సక్రమంగా అమలు చేయలేకపోయిందన్నారు. కుంటి సాకులు చెబుతూ కాలం వెళ్లదీసింది తప్ప ఏ ఒక్క వర్గానికి మేలు చేయలేకపోయిందన్నారు . రైతు భరోసా రూ . 15వే లు, రైతు కూలీలకు 12వేలు, మాయ మాటలే తప్ప ఆచరణ లో లేదన్నారు.రుణమాఫీ అరకొరేనని, వరి బోనస్ పై బోగస్ మాటలు చెబుతున్నారని విమర్శించారు. మహాలక్ష్మి అని మహిళలను మోసం చేశారన్నారు. ఆడబిడ్డలకు ప్రతినెల ఇస్తామన్న రూ.2500 ను అటకెక్కించారని , రూ.500 సిలిండర్ రాయితీ కార్యక్రమం అరకోరాగానే కొనసాగించిందన్నారు . పేదలకు సొంతిల్లు కలగానే మిగిలిపోయిందని, ఒక డబల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల సహాయం అందించలేదని విమర్శించారు. యువ వికాసం పథకం ద్వారా అందిస్తామన్న ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఉత్తిత్తి హామీలుగా మారాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు , వాగ్దానాలు హామీలు కోకొల్లలు ఉన్నాయని, అందులో ఏ ఒక్కటి కూడా సక్రమంగా నెరవేర్చలేకపోయిందన్నారు. ఒకప్పుడు రెండు వేల పింఛన్ వచ్చుడే గగనం అనుకుంటే , రూ.4,000 పింఛన్ ఇస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఆరు అబద్దాలు, 66 మోసాలను ప్రజలకు వివరిస్తామన్నారు. జూట మాటలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. మోసం చేయడం కాంగ్రెస్ నైజం అని, అందుకే మోసాలను నిలదీయడానికి బిజెపి పోరాటం చేస్తుందన్నారు. ఇట్టికార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, కన్న కృష్ణ, ఎర్రబెల్లి సంపత్ రావు , కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, టౌన్ 1,2 కన్వీనర్లు కోలగని శ్రీనివాస్, గుంజేటి శివకుమార్, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, కన్నబోయిన ఓదెలు, మండల , జోన్ అధ్యక్షులు కంచె శేఖర్, కదార్ల రతన్, అవదుర్తి శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి, పురం హరి, తనకు సాయి, కార్పొరేటర్లు వంగల పవన్, బండ రమణ, నాగసముద్రం ప్రవీణ్, కొలగని శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, రాజు , జానపట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, రాజు, లడ్డు ముందడ, మాసం గణేష్, శివానందం తోపాటు కరీంనగర్ అసెంబ్లీ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ కమిషనర్లను ఏర్పాటు చేయాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (హైదరాబాద్) డిసెంబర్ 7.:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎర్రబెల్లి ప్రగతి ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రగతి మాట్లాడుతూ సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,తెలంగాణ మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, పాల్గొన్నారు.

# ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ పేరెంట్స్ ఖేల్



**చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 07:** ప్రపంచంలో సంతోషమనేది చాలా విలువైనదని సంతోషకరమైన జీవితాన్ని గడపడం చాలా ఆదర్శనమైనదని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో చాలా వినుత్నంగా ఆదర్శనీయంగా నిర్వహించినటువంటి పేరెంట్స్ ఖేల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు సద్బుద్ధులు నేర్పించేది తల్లిదండ్రులని మరియు తల్లిదండ్రుల మార్గాన్ని అనుసరించినటువంటి పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. చిన్ననాటి నుండే పిల్లలకు పలు విషయాలపట్ల శ్రద్ధ వహించే విధంగా ముఖ్యంగా నైతిక విలువలను తెలియపరచవలసిన అవసరం ఎంతగానో ఉందని వారు గుర్తు చేశారు.నేటి సమాజంలో చాలామంది యువత తల్లిదండ్రుల మార్గదర్శకాన్ని అనుసరించకపోవడం వల్ల ఉజ్వలమైన భవిష్యత్తును కోల్పోవడం చాలా విచారకరమని చెప్పారు. తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి పిల్లల భవిష్యత్తును సమీక్షిస్తూ వారికి కావల్సినటువంటి వనరులను కల్పిస్తూ వారి అద్భుతమైనటువంటి జీవనానికి నాంది పలకాలని కోరారు.చిన్ననాడు మన తల్లిదండ్రులు నేర్పించినటువంటి విషయాలను నేటికీ మనం గుర్తుపెట్టుకోగలుగుతున్నామంటే వారు మనకు ఇచ్చినటువంటి విధానమే కారణం అని చెప్పారు. తల్లిదండ్రులు మనకు ఎన్నో విషయాలు చెప్పేవారని కాని నేడు సాంకేతిక పరిజ్ఞానం వలన సమయం అనేది దొరకకపోవడం వలన తల్లిదండ్రులకు మరియు పిల్లలకు ఒక గ్యాప్ ఏర్పడుతుందని ఈ గ్యాప్ని తొలగించడానికి తప్పనిసరిగా విధి నిర్వహణలో భాగంగా తల్లిదండ్రులు బాధ్యతాయువతంగా పిల్లలకు సమయానికి కేటాయించి పలు విషయాల పట్ల జాగృతం చేయాల్సిన అవసరం ఎంతగానో ఉందని చెప్పారు.ఈ సమయం కేటాయింపు వలన పిల్లలకు పలు విషయాల పట్ల అవగాహన రావడమే కాకుండా వారిని చదువులో రాణించే విధంగా ప్రోత్సహించినవారవుతామని చెప్పారు. తల్లిదండ్రులతో సంబంధాలు పెంపొందించుకోటమే ప్రధాన లక్ష్యంగా నేడు పాఠశాలలో వారి అమూల్యమైన సమయాన్ని తీసుకొని వారికి వినోదాత్మకంగా వినూత్నంగా పలు పోటీలను నిర్వహించడం జరిగినదని చెప్పారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది తల్లిదండ్రులు వారి పిల్లలతో కలిసి కార్యక్రమాలలో పాల్గొని కార్యక్రమానికి నూతన వన్నె తెచ్చారు అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు భాష గొప్పదనం, తెలుగు ప్రాముఖ్యత పై వ్యాసరచన పోటీలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 07 :** ఎల్లారెడ్డిపేట మండలం అక్క పెల్లి ప్రభుత్వ పాఠశాల లో కె .వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొలుగూరి వెంకట రాజేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం తెలుగు భాష గొప్పదనం, తెలుగు ప్రాముఖ్యత కాపాడేందుకు విద్యార్థులకు తెలుగు భాష పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కె .వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొలుగూరి వెంకట రాజేశ్వరరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి కృష్ణ హరి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం సారయ్య కె .వి.ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు రమకుమారి జ్యోతి రాణి సిఓ మధుసూదన్ మాజీ సర్పంచ్ మందాటి దేవేందర్ యాదవ్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు